www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 27 డిసెంబర్ 2023
5
వైఎస్ఆర్

ఎపిపిఎస్‌సి పరీక్షలు పటిష్టంగా నిర్వహించాలి : డిఆర్‌ఒ

ప్రజాశక్తి - కడప

ఎపిపిఎస్‌సి, డిపార్ట్‌మెంటల్, లెక్చరర్ పాలిటెక్నిక్ కళాశాల పరీక్షలు పటిష్టంగా నిర్వహించాలని డిఆర్‌ఒ గంగాధర్ గౌడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27 నుంచి 30 వరకు, జనవరి 2 నుంచి 2 వరకు నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు, 4 నుంచి నిర్వహించే లెక్చరర్, పాలిటెక్నిక్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులు పని చేయాలని అన్నారు. పరీక్షలు ఉదయం 10:00 గంటలను మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 5:00 వరకు , లెక్చరర్ పాలిటెక్నిక్ కాలేజ్ పరీక్ష జనవరి 4వ తేదీ ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించనున్న పరీక్షలను పటిష్టంగా, పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.

మైదుకూరు, ప్రొద్దుటూరులలో ప్లేట్లతో చప్పుడు చేస్తూ నిరసన తెలియజేస్తున్న అంగన్వాడీలు

మోత మోగించు.. హక్కులు సాధించు

ప్లేట్లతో మోత మోగిస్తూ నిరసన
15వ రోజూ కొనసాగిన సమ్మె
టిడిపి, ప్రజా సంఘాల నాయకులు మద్దతు

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ కడప జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 15వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తున్నారు. రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. మంగళవారం జిల్లా వ్యాపితంగా ప్లేట్లతో మోత మోగిస్తూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.

కడపలో ప్లేట్లతో మోత మోగిస్తున్న అంగన్వాడీలు

వేంపల్లెలో ప్లేట్లతో మోత మోగిస్తున్న అంగన్వాడీలు

మైదుకూరు : పండగలకు, జన్మదినానికి జిల్లాకు గాలో వస్తున్నారు.. గాలో వెళ్తున్నారు కానీ అంగన్వాడీల సమస్యలు తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి సమయం లేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ అన్నారు. మంగళవారం మైదుకూరు పట్టణంలో అంగన్వాడీలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో ఆయన మద్దతు పలికారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు నాగ సుబ్బారెడ్డి, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్, డివైఎఫ్ఐ నరసింహ, సిఐటియు నాయకులు జహంగీర్ బాషా, షరీఫ్, సిపిఐ నాయకులు శ్రీరాములు, ఎఐటియుసి నాయకులు శివరామ్, అంగన్వాడీ కార్యకర్తలు భారతి, ధనలక్ష్మి, చేన్నమ్మ శోభ, రామ తులసి, రేణుక పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) :** స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ప్లేట్లు వాయిస్తూ అంగన్వాడీలు వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.లక్ష్మీదేవి మాట్లాడుతూ అంగన్వాడీలకు నాసిరకం ఫుడ్ ప్రభుత్వం అందిస్తున్న సేవల్లో నాణ్యమైన పౌష్టిక ఆహారంతో పాటు అంగన్వాడీ టీచర్లు, ఆయాలు జీతాలు పెంపుదల చేసి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, ఐద్వా జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం, అంగన్వాడీ యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి, సునీత, నాగలక్ష్మి, ఎఐటియుసి కార్యదర్శి విజయ గురుదేవి, శివమ్మ, అర్బన్ సెంటర్ అంగన్వాడీ వర్కర్లు దాదాపుగా 500 మంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **కడప అర్బన్ :** మంగళవారం రూరల్, అర్బన్ ప్రాజెక్ట్ ఎదుట ప్లేటు,గరిటతో మోత మోగిస్తూ నిరసన చేపట్టారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఓబులేసు, అంగన్వాడీ యూనియన్ నాయకులు నాగలక్ష్మి, పద్మ, సంజెమ్మ, స్వప్న, శ్యామలేని పాల్గొన్నారు. **పులివెందుల టౌన్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అంగనవాడీ కార్యకర్తలు, ఆయాలు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడీల ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన హక్కులను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ లను వెంటనే అమలు చేయాలని టిడిపి శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో అంగన్వాడీల ధర్నా నిర్వహిస్తున్న ధర్నాకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన హక్కులను వెంటనే పరిష్కరించాలని కోరారు. మీరికి ఒక మద్దతుగా అంగన్వాడీ కుటుంబ సభ్యులు కూడా కూర్చొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు మధుసూదన్ రెడ్డి, ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు. **వేంపల్లె :** అంగన్వాడీ ఉద్యోగులకు జీతాలు పెంచాలంటూ ప్లేటు వాయిస్తూ వినూత్నంగా సమ్మె చేశారు. అంగన్వాడీలకు జీతాలు పెంచడంతో సమస్యలను పరిష్కరించాలని చేస్తున్న సమ్మె విజయమ్మ, శోభా దేవి, సుభద్ర, జయప్రదమ్మ, రాధమ్మ, రత్నమ్మ, తులసమ్మ, కళావతి, కె.వి సుభాషిని, వాణి, వసంత, **జమ్మలమడుగు :** అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు సమ్మె ఆగదని జిల్లా సిఐటియు కార్యదర్శి బి లక్ష్మీదేవి, ప్రొద్దుటూరు సిఐటియు కార్యదర్శి సత్యం పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదురుగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అంగన్వాడీ మహిళలందరూ ప్లేట్లను తీసుకొని గంటలతో ప్లేట్లను కొడుతూ వినూత్నంగా నిరసన చేపట్టారు. అంగన్వాడీలకు మద్దతుగా యుటిఎఫ్ సంఘం నాయకులు, ఎపిటిఎఫ్ సంఘం నాయకులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సంఘం నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఏసుదాసు, సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి విజయ్, అంగన్వాడీ యూనియన్ నాయకులు భాగ్యమ్మ లక్ష్మీదేవి నరసమ్మ పాల్గొన్నారు. **దువ్వూరు :** అంగన్వాడీ వర్కర్ల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించే వరకు సమ్మెను కొనసాగిస్తామని అంగన్వాడీ సిబ్బంది తెలిపారు అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 15 రోజులను చేరుకుంది. రోజూ వినూత్న పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. ఈరోజు ఎంపిడిఒ కార్యాలయం ఎదుట కాళీ కంచాలతో గంటలతో చప్పుడు చేసుకుంటూ వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలు నెరవేరేవరకు సమ్మె విరమించబోమని అంగన్వాడీలు చెప్పారు. **పోరుమామిళ్ల :** తహశీల్దార్ కార్యాలయం నుంచి ఆర్‌టిసి బస్టాండ్ వరకు ప్లేట్లు, గరిటలతో మోత మోగించుకుంటూ జీతాలు పెంచాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు ర్యాలీ నిర్వహించారు. ఆర్‌టిసి బస్టాండ్‌లో మానవహారంగా నిలబడి పెద్ద ఎత్తున శబ్దం మోగించి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. భైరవప్రసాద్, ఓబులాపురం, విజయమ్మ, సిఐటియు మండల నాయకులు బొజ్జ చిన్నయ్య, ప్రాజెక్ట్ అధ్యక్షులు వినోదదేవి, అంగన్వాడీ దస్తగిరమ్మ, రేణుకాదేవి, జ్యోతి, సుధా, వాణి, లీలావతి, నాయణమ్మ, స్వాతి, రమాదేవి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పులివెందుల : అంగన్వాడీలకు మద్దతు తెలియజేస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి

బద్వేల్: ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

ఆర్థిక బకాయిల చెల్లింపులపై పోరుబాట : యుటిఎఫ్

కడప అర్బన్ : ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన ఆర్థిక బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరుతూ విజయవాడలో జనవరి 9,10 తేదీలలో 36 గంటల ధర్నా చేపడుతున్నామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు పేర్కొన్నారు. మంగళవారం యుటిఎఫ్ భవన్‌లో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన సుమారు రూ.18వేల కోట్లు బకాయిలు చెల్లించకుండా పెండింగ్‌లో ఉంచిందని పేర్కొన్నారు. ఆగస్ట్ లో ఉద్యోగులతో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో సెప్టెంబర్ లోపు అన్ని బకాయిలు చెల్లిస్తామని మంత్రులు, అధికారులు ఇచ్చిన హామీ ఇంతవరకు నెరవేరలేదని విమర్శించారు. బకాయిలు కోసం ఎప్పుడు ప్రాతినిధ్యం చేసినా తరువాత నెలలో ఇస్తామని చెప్పడం తప్ప ఆచరణలో ఏ విధమైన పురోగతి లేదని వారు పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలను ఇలా వాయిదాల మీద వాయిదాలు వేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ అవసరాల కోసం దాచుకున్న ప్రావిడెంట్ ఫండ్, ఏపీజిఎల్ఐ సొమ్ముతోపాటు డి.ఎ, పిఆర్సి, ఆర్జిత సెలవుల బకాయిల చెల్లింపుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ఆర్థిక బకాయిలు చెల్లింపులో అలసత్వం ప్రదర్శించడానికి నిరసనగా, బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న అన్ని తాలూకా కేంద్రాల్లో ఆరు గంటల ధర్నా, జనవరి 3వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ఎదుట 12 గంటల ధర్నా నిర్వహించనున్నామని చెప్పారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బి.హరి ప్రసాద్, కడప జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఏజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిలర్ చంగల్ రాజు ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్ నాయకులు బాబు, చంద్రశేఖర్, సుబ్బారావు, సమీర్ భాష, రాజు, శ్రీనివాసులు, ఈశ్వరరావు, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

టిడిపిలోనే బలిజలకు న్యాయం

ప్రజాశక్తి - కడప అర్బన్

బలిజలు వైసిపితోనే అని ఆడా చైర్మన్ గురుమోహన్ మాట్లాడటం హాస్య స్పదంగా ఉందని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి బి. హరి ప్రసాద్ అన్నారు. మంగళవారం హరి టవర్స్‌లో బలిజ సంఘం నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది బలిజలు వాస్తవాలు మాట్లాడితే అది సహించలేని వైసిపి నాయకులు సిగ్గులేకుండా మీడియా సమావేశం పెట్టి విమర్శించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. బలిజలకు ఏ పార్టీ ఏం చేసిందో కడపలోని శ్రీకృష్ణదేవరాయలు విగ్రహ వద్ద చర్చకు సిద్ధమని సవాలు విసిరారు. ఎన్నో పదవులు అలంకరించిన సీనియర్ నాయకులు సి. రామచంద్రయ్య పదవి కేవలం అలంకార ప్రాయంగా మార్చేసిన ఘనత వైసిపి దే అన్నారు. కేవలం ఎమ్మెల్సీ పదవి తిరుమల దర్శనాలకు మాత్రమే పనికి వస్తుందని తెలిపారు. 2014లో బలిజలను బిసిలలో చేర్చడానికి బిసి కమిషన్ వస్తే డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, నాయి బ్రాహ్మణ సంఘం యానాదయ్యతో కుర్చుని ధర్నా చేసింది వైసిపి కదా అని ప్రశ్నించారు. బలిజలు మేలుకోండి భవిష్యత్ కార్యాచరణ కు సిద్ధం అవ్వండి అన్నారు. లేకుంటే పల్లకీలు మోయాల్సి వస్తుంది కాబట్టి ఏదైనా మేలు జరగాలంటే టిడిపితో సాధ్యమని పేర్కొన్నారు. సమావేశంలో బలిజ సంఘం నాయకులు గోపిశెట్టి నాగరాజు, తోట రామచంద్రయ్య, కావాలి కళ్యాణ రామ్మూర్తి, గంధం ప్రసాద్, వేమన శ్రీనివాసులు, దండు సుబ్బరాయుడు, మాదినేని బాలకృష్ణ, తిరుమల శెట్టి సుబ్బరాయుడు, సూంగలూరు నాగరాజు కొత్తపల్లె వెంకటయ్య ,గల్లా సుబ్బరాయుడు ,దండు అశోక్ కుమార్ ,గాలి ఆంజనేయులు, బాలిశెట్టి రవి పాల్గొన్నారు.

చంద్రబాబుకు పట్టం కట్టండి

కడప అర్బన్ : వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో అధోగతి పాలైన, రాష్ట్ర భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో చంద్రబాబుకు పట్టం కట్టాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, జనసేన జిల్లా ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్ ప్రజలను కోరారు. రవీంద్రనగర్ లోని 41వ డివిజన్‌లో కడప నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి రెడ్డప్ప గారి మాధవి ఆధ్వర్యంలో మంగళవారం టిడిపి, జనసేన నాయకులు కలిసి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం అని అభ్యర్థిస్తే ప్రజలు అవకాశం ఇస్తే దోచుకోవడం, దాచుకోవడం తోనే వైసిపి పాలన చివరి దశకు చేరుకుందని విమర్శించారు. వైసిపి పాలనలో పారిశ్రామికంగా రాష్ట్రం వెనుకబడిందని, ఒక్క పరిశ్రమ ఏర్పాటు కాకపోవడంతో యువతకు ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో, ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారని చెప్పారు. కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ శివ, బాబు, పాల్గొన్నారు.

పనికి తగ్గ వేతనం ఇవ్వాలి

- మున్సిపల్ కార్మికుల సమ్మెలో యూనియన్ నాయకుల డిమాండ్
- టిడిపి, జనసేన, యుటిఎఫ్ మద్దతు

మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతు తెల్పుతున్న టిడిపి, జనసేన నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మున్సిపల్ కార్మికులు సమ్మె బాట పట్టారు. మంగళవారం ఫెడరేషన్ ఆధ్వర్యంలో పాతమున్సిపల్ కార్యాలయం, కార్పొరేషన్ కార్యాలయం ఎదుట సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి, జనసేన జిల్లా ఇన్‌ఛార్జీ శ్రీనివాస్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాదన విజయ్‌కుమార్, పాలెం మహేష్‌బాబు, నాయకులు సంపూర్ణమద్దతు ప్రకటించారు. ఈ వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాత్రమే కార్మికులు కోరుతున్నారని పేర్కొన్నారు. ఎన్నికముందు హామీ ఇచ్చి తరవాత తుంగలోతొక్కడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే సమస్యలను పరిష్కరిస్తామని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని కోరుతామన్నారు. సమ్మెకు యుటిఎఫ్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని చెప్పారు. హామీ ఇచ్చిన అన్ని వర్గాలను సిఎం మోసం చేశారని విమర్శించారు. సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఫెడరేషన్ నగర అధ్యక్షులు సుంకర రవి మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగాల రెగ్యులర్ కోసం మున్సిపల్ కార్మికులు నిరవధిక సమ్మె చేపట్టారని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు హెల్త్ రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని చెప్పారు. క్లాప్ ఆటోల డ్రైవర్లకు రూ.18,500 కనీస వేతనం ఇవ్వాలని తెలిపారు. మున్సిపల్ ఆప్కాస్ ఉద్యోగులు, కార్మికులకు రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యూటీ, సగం జీతం పెన్షన్‌గా ఇవ్వాలని కోరారు. విలీన పంచాయతీలు, కరోనా, వరదలు, కొత్తగా తీసుకున్న కార్మికులకు ఆప్కాస్ జీతాలు, హెల్త్ అలవెన్సు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్, ఫెడరేషన్, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

మైదుకూరు : మున్సిపల్ ఆప్కాస్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలంటూ మున్సిపల్ కార్మికులు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉద్యోగులకు, కార్మికులకు జగనన్న ఇచ్చిన హామీల సాధనకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం మైదుకూరు పాత మున్సిపాలిటీ కార్యాలయం ముందు పారిశుధ్య కార్మికులు నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సిఐటియు ట్రెజరర్ జి.చిన్న, లక్ష్మయ్య, శేఖర్, వెంకటసుబ్బయ్య, పుల్లమ్మ, విశ్వనాథం, చిన్న రాముడు, నాగయ్య, పాపారాయుడు, ఓబులమ్మ పాల్గొన్నారు. **బద్వేలు :** స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర నాయకులు కాలువ నాగేంద్రబాబు మాట్లాడుతూ సమ్మెతోనైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ ఉపాధ్యక్షులు షేక్ ఆదిల్, యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శ్యామ్‌ప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు, దియ్యాల దేవమ్మ, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, కార్యదర్శులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు :** కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మునిసిపల్ కార్మిక సంఘ (సిఐటియు అనుబంధం) గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ కార్యదర్శి సాల్మన్ కోరారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు మంగళవారం కార్మికులు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చంటి, పట్టణ కోశాధికారి రాఘవేంద్ర, ప్రమీలమ్మ, గుర్రమ్మ, గీతమ్మ, రమాదేవి, శాంతి, మరియమ్మ, నరసమ్మ, అన్నపూర్ణ, మోహన్, జాకోబ్, ఓబయ్య, సురేష్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు గాలికి : రాష్ట్ర కన్వీనర్

ప్రజాశక్తి - బద్వేలు

డిపో అకౌంటెంట్‌కు వినతి పత్రం అందజేస్తున్న రాష్ట్ర కన్వీనర్

ఆర్‌టిసిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అవుట్ సోర్స్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ వి. తులసిరాం పేర్కొన్నారు. ఆర్టీసీ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జోనల్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బద్వేలు డిపోలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ –అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలపై ఆయన ఆరా తీశారు. అనంతరం డిపో అకౌంటెంట్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌టిసిలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వం, యాజమాన్యం గాలికి వదిలేశారని పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం అక్టోబర్ నుంచి స్కిల్డ్ వర్కర్ కు రూ.16,458, సెమి స్కిల్డ్ వర్కర్లకు రూ. 13,415, అన్ స్కిల్డ్ వర్కర్లకు రూ. 11, 356, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ. 12,385 చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సి ంగ్ కార్మికులకు, అద్దె బస్సు డ్రైవర్లకు ఆర్ టిసిలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ డ్రైవర్లకు ఇపిఎఫ్, ఇఎస్ఐ, వారాంతపు సెలవులు, సెలవులు వర్తింపజేయడం లేదని పేర్కొ న్నారు. గుర్తింపు కార్డులు కూడా ఇవ్వ లేదని వాపోయారు. విధుల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం అందించడం లేదన్నారు. వేతనాలు కూడా సక్రమంగా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక డిపోలో కాంట్రాక్టర్లు కార్మికుల బ్యాంకు పాసు పుస్తకాలను, ఎటిఎంలను వారి వద్దే ఉంచుకొని అరకొర వేతనాలను కార్మికుల చేతికి ఇస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఈ విషయంపై సంబంధిత డిపో అధికారులు కాంట్రా క్టర్లపై ఒత్తిడి తెచ్చి కార్మికులకు చట్టబద్ధంగా రావాల్సిన వేతనాలను ఇప్పించడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ జోనల్ కార్యదర్శి భాస్కర్, సిఐటియు పట్టణ కన్వీనర్ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. మంగళవారం మండలంలో కోట్లాది రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి పనులైన ఇడుపులపాయలోని వైఎస్ఆర్ మెమోరియల్ పార్కు, ట్రిపుల్ ఐటిలోని కంప్యూటర్ ల్యాబ్, డిగ్రీ కళాశాలల భవనాలు, ఉర్దూ జూనియర్ కళాశాల భవనాలను, వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో జరుగుతున్న డ్రెయినేజీ పనులను, రోడ్లను, రైతు బజారు, రోడ్డు భవనాల శాఖ అతిథి గృహం, ఆర్‌టిసి బస్టాండు పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. జనవరి 15 నాటికి ఉర్దూ జూనియర్ కళాశాల పనులు పూర్తి చేయాలని సూచించారు. ఉర్దూ జూనియర్ కళాశాలలో నాన్ టిచింగ్ ఉద్యోగాలను లోకల్ వారికి నియమించాలని జిల్లా కలెక్టర్‌ను మాజీ జడ్‌పిటిసి సభ్యుడు డాక్టర్ ఎస్ఎఫ్ బాషా కోరారు. కలెక్టర్ వెంట పులివెందుల ఒఎస్‌డి అనిల్ కుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి రవి కుమార్‌రెడ్డి, సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, ఎంపిపి లక్ష్మి గాయత్రీ, పులివెందుల ఆర్‌డిఒ వెంకటేష్, విద్యుత్ ఎడిఎ శ్రీకాంత్, తహశీల్దార్ చంద్ర శేఖర్ రెడ్డి, రోడ్డు భవనాల శాఖ ఇఇ సిద్దారెడ్డి, పాడా ఎఇ కుమార్, వైసిపి నేతలు మటన్ బాబా, ఆదినారాయణరెడ్డి, సునీల్, విఆర్‌ఓ రవీం ద్రారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **చక్రాయపేట:** రాయలసీమలో పేరు ప్రఖ్యాతి చెందిన గండి క్షేత్రం ఎన్నికల ముందే ముఖ్యమంత్రి వైయస్ జగన్మో హన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కావాలని , త్వరతి గతిన పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయరామరాజు, పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి సూచించారు. మంగళవారం వారు ముందుగా గండి శ్రీ అంజన్న స్వామిని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి చిత్ర పటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. రూ. 23 కోట్లతో సర్వ శ్రేయోనిధులతో పునః నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ వెంకటేశులు, వేంపల్లి జడ్‌పిటిసి రవికుమార్‌రెడ్డి అన్నారు. డిఇ గంగయ్య, తహశీల్దార్ రాజసింహ నరేంద్ర, ఎఇ నిఖిల్, మాజీ చైర్మన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్, కావలి కృష్ణ తేజ ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి , ఉప ప్రధాన అర్చకుడు రాజా స్వామి పాల్గొన్నారు.

చక్రాయపేట :గండి అంజన్నను దర్శించుకుంటున్న కలెక్టర్ విజయ్‌రామరాజు

క్రీడా రంగానికి పెద్దపీట : డిప్యూటీ సిఎం

ప్రజాశక్తి - కడప

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో క్రీడా రంగానికి పెద్ద పీట వేసి ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాషా, నగర మేయర్ కే. సురేష్ బాబు సంయుక్తంగా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక క్రీడా ప్రాధికారత మైదానం (మున్సిపల్ స్టేడియం)లో ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడానికి వారి ప్రతిభను చూపడానికి ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ క్రీడా పోటీలు ఈనెల 26 నుంచి ఫిబ్రవరి 10 వరకు నిర్వహిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని రంగాలకు ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు దేశంలో ఎక్కడా లేనివిధంగా 47 రోజులపాటు సచివాలయ పరిధి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడా సంబరాలను నిర్వహిస్తారన్నారు. ఈ క్రీడా పోటీలు ఐదు అంశాలలో క్రికెట్, బాడ్మింటన్, వాలీబాల్, కబ్బడి, ఖోఖో విభాగాల్లో నిర్వహిస్తారని చెప్పారు. కడప నగరాన్ని క్రీడా హబ్ గా తీర్చిదిద్దుతామని అన్నారు. మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి ప్రార్ధన గీతంతో కార్యక్రమాన్ని ప్రారం భించారు. అనంతరం జాతీయ పతాకావిష్కరణను, క్రీడల పతాక ఆవిష్కరణను చేశారు. అలాగే క్రీడాజ్యోతిని వెలిగించారు. కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, ముంతాజ్ బేగం, స్థానిక కార్పొరేటర్ సూర్యనారాయణ రావు, ఇతర కార్పొరేటర్లు, మార్కెట్ యార్డు చైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, వైస్ చైర్మన్ సయ్యద్ ఇబ్రహీం మియా, నాయకులు అఫ్జల్ ఖాన్, నారపురెడ్డి సుబ్బారెడ్డి ఇతర నాయకులు వివిధ క్రీడాల అసోసియేషన్ అధ్యక్షులు, కోచులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

జ్యోతి ప్రజ్వలన చేస్తూ క్రీడలను ప్రారంభిస్తున్న డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

వినతిపత్రం సమర్పిస్తున్న రైతు నాయకులు

అదనంగా స్థలం కేటాయించాలని వినతి

ప్రజాశక్తి - మైదుకూరు

మైదుకూరు పట్టణం అంకాలమ్మ గుడి దగ్గర ఉన్న హిందూ శ్మశాన వాటికకు అదనపు స్థలం కేటాయించాలంటూ రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి రమణ కోరారు. ఆ మేరకు మంగళవారం మున్సిపాలిటీ మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ స్థానిక హిందూ శ్మశాన వాటిక పూర్తిస్థాయిలో సమాధులతో నిండిపోయి, మృత దేహాలను పూడ్చడానికి కష్టంగా ఉందన్నారు. మైదుకూరు గ్రామం నుండి పట్టణ స్థాయిగా పెరగడంతో జనాభాకు అనుగుణంగా శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని కోరారు. మున్సిపల్ పరిధిలోని గ్రామాల్లో అక్రమణకు గురైన శ్మశాన వాటికలను సర్వే చేయించి ప్రహరీ నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో రైతు సేవాసమితి నాయకులు శ్రీనివాసులు, సుబ్బరాయుడు, నాగరాజు పాల్గొన్నారు.

దాతలకు స్వామి చిత్రపటాన్ని అందజేస్తున్న ఎసి

అన్నదానానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి - చక్రాయపేట

జిల్లాలో ప్రసిద్ధి చెందిన గండి వీరాంజనేయ స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు శాశ్వత నిత్యాన్నదాన పథకానికి పెండ్లిమర్రి మండలం గొందిపల్లి వాస్తవ్యులు మాచవరం రామచెన్నారెడ్డి, ఆయన భార్య రామసుబ్బమ్మల జ్ఞాపకార్థం వారి కుమారుడు రామాంజనేయరెడ్డి, కోడలు రాజేశ్వరమ్మ మంగళవారం రూ.1,00,116 విరాళం అందజేశారు. అనంతరం దాతలకు ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ, ప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం అందజేశారు. శేష వస్త్రంతో వేద ఆశీర్వచనం చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి పాల్గొన్నారు.

విభిన్నప్రతిభావంతులకు దుప్పట్లు వితరణ

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలోని నగరిగుట్టలోని క్రీస్తు సంఘం చర్చిలో క్రిస్మస్, బాక్సింగ్ డేను పురస్కరించుకొని మంగళవారం ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో చర్చి ఫాదర్ ఏసోబు, ఆయన సతీమణి రాణి 30 మంది విభిన్నప్రతిభావంతులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు క్షేమంగా ఉండాలని ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎపి విభిన్నప్రతిభావంతుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, సేవకుడు జనార్ధన్‌రెడ్డి, సంఘ కార్యవర్గ సభ్యులు వెంకటసుబ్బయ్య, సునీల్, వినయ్, రాజు, డేవిడ్, రమేష్ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న చర్చి ఫాదర్ ఏసోబు

పిఎఫ్ ఖాతాల్లో డబ్బులు ఏమయ్యాయి..?

ప్రజాశక్తి - కడప అర్బన్

జడ్‌పి పిఎఫ్ ఖాతాలలో ఉపాధ్యాయ ఉద్యోగుల డబ్బులు ఏమయ్యాయని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల శివార్జున ప్రశ్నించారు. మంగళవారం సంఘం కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ప్రతి నెలా తమ జీతాలలో నుంచి దాచుకున్న పిఎఫ్ రుణాలు చెల్లించడంలో ప్రభుత్వం తీవ్రమైన ఆలస్యం చేస్తోందని పేర్కొన్నారు. దీనివల్ల పిఎఫ్ అకౌంట్‌లలో లో డబ్బులు ఏమయ్యా యోననే ఆందోళన ఉద్యోగులలో ఉందన్నారు. ఇలాంటి దారుణమైన పరిస్థితి రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేదని తెలిపారు. ప్రభుత్వం వాస్తవాలను గ్రహించి పిఎఫ్ రుణాలు, ఎపిజిఎల్ఐ రుణాలు, మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు, సరెండర్ లీవ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.సుదర్శన్ బాబు, మేండ్రగుత్తి గంగరాజు, కార్యదర్శులు కట్టా గంగాధర్, జయరాముడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మేకల శివార్జున

క్రైం కార్నర్

ట్రాక్టర్ బోల్తా : బాలుడికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - లింగాల

మండల కేంద్రమైన లింగాలలో మంగళవారం సాయంత్రం ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో అజయ్‌కుమార్ అనే బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు కథనం మేరకు.. లింగాల సమీపంలోని వనంబావి వద్ద కాశిరెడ్డి నాయనా ఆరాధన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన చెక్కభజన, కోలాటాలు, భజనలు చూసేందుకు ఆ ప్రాంత గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు లింగాల నుంచి అజయ్‌కుమార్ మరో 30 మంది వరకు ట్రాక్టర్లో తిరుగు ప్రయాణంలో ట్రాక్టర్ లిఫ్ట్ ట్రాలీ పైకిలేచి ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో అజయ్ ఎడమకాలు కింది భాగం నుజ్జునుజు అయింది. స్థానికులు 108 వాహనం ద్వారా పులివెందుల ఏరియా హాస్పిటల్, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్‌కు తరలించారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మండల పరిధిలోని నల్లపరెడ్డిపల్లె గ్రామంలో నివాసముంటున్న మేకల జ్యోతి(27)అనే మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కొండాపురం మండలం రైల్వే కొండాపురం బుక్కపట్నం నుంచి బతుకుదెరువు కోసం మేకల ఆనంద్ బాబు తన భార్య పిల్లలతో నల్లపురెడ్డిపల్లె గ్రామానికి వచ్చారు. అక్కడ హాస్టల్‌లో పనిచేస్తూ జీవనం సాగించేవారు. వీరికి ముగ్గురు పిల్లలు. మంగళవారం మధ్యాహ్నం ఆనంద్ బాబు క్యారియర్ కోసం ఒక అతన్ని ఇంటికి పంపగా విషయం తెలిసింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ అరుణ్‌రెడ్డి సిబ్బందితో గ్రామానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నాసిరకం కిట్లు.. సాగేదెలా ఆటలు

ప్రభుత్వ కిట్లతో ఆడాలనే నిబంధనలు.. అరకొర వసతులు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడదాం.. ఆంధ్ర కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి సంబంధించిన క్రీడా వస్తువులను కూడా ప్రభుత్వమే అందిస్తోంది. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన క్రికెట్ మ్యాచ్‌లో ప్రభుత్వం అందించిన క్రీడా సామగ్రి నాణ్యతలో డొల్లతనం బయటపడింది. ప్రారంభమైన మొదటి మ్యాచ్ లోనే 2 క్రికెట్ బ్యాట్లు ఆటగాళ్లు ఆడు తుండగానే విరిగిపోయాయి. అక్కడున్న క్రీడా కారులు, ప్రేక్షకులు నివ్వెర పోయారు. అలా బ్యాట్లు విరుగుతున్నా కూడా ప్రభుత్వం అం దిం చిన బ్యాట్లతోనే క్రికెట్ ఆడాలని క్రీడా అధికా రులు షరతులు విధించడంపై క్రీడాకారులు మండి పడుతున్నారు. క్రీడాకారుల పేరు నమోదు సమయంలో వాలంటీర్లు తమ ఇష్టానురాజ్యంగా తమ వద్దనున్న ఆధార్ కార్డులతో వారే నమోదు చేశారనే ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. ఆ కారణంగానే ఒక్కో సచివాలయంలో వందల కొద్దీ ప్లేయర్లు రిజిస్టర్ అయినా కూడా క్రీడా మైదానానికి వచ్చేసరికి 15 నుండి 20 మంది ప్లేయర్లు మాత్రమే క్రీడలు ఆడుటకు సిద్ధంగా ఉన్నారు. అలాగే బ్యాడ్మింటన్ క్రీడలకు సంబంధించి ఒక్కో సచివాలయానికి ఒక్క బ్యాడ్మింటన్, రాకెట్ మాత్రమే ఇవ్వడంపై క్రీడా కారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క సచివాలయానికి ఒక రాకెట్ మాత్రమే ఇస్తే ఒకే సచివాలయం పరిధిలో జరిగే మ్యాచ్‌కు నలుగురు ఆటగాళ్లు ఆడవలసి ఉంటుందని, మిగిలిన ముగ్గురు దేనితో ఆడాలంటూ ప్రశ్నిస్తున్నారు. ఇలా అరకొర సదుపాయాలు, క్రీడా వస్తువులను అందించి క్రీడాకారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఆడదాం.. ఆంధ్ర పేరుతో ప్రజల ధనాన్ని ప్రభుత్వం వృథా చేసిందని పలువురు పేర్కొంటున్నారు. సచివాలయాలకు అందాల్సిన క్రీడా సామగ్రిని వైసిపి నాయకులు తీసుకెళ్లి తమ ఇళ్లలో దాచుకున్నట్లు సమాచారం. ఏది ఏమైనా ఆడ దాం.. ఆంధ్ర కార్యక్రమంపై ప్రజల్లో పూర్తి వ్యతిరేక భావం ఏర్పడిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఆడుతుండగా విరిగిన క్రికెట్ బ్యాట్లు

అధునాతన వసతులతో మహా గురుకుల పాఠశాల : ఎంపీ

మహా గురుకుల పాఠశాలను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

మండల కేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మహా గురుకులంలో అధునాతన వసతులున్నాయని ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. మహాగురుకుల పాఠశాలను మంగళవారం ఎంపీ, ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వెయ్యి మంది విద్యార్థులు చదువుకునేలా రూ.21 కోట్లతో ఈ పాఠశాల ఏర్పాటు చేశారన్నారు. 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఇంగ్లిష్‌లో చదువుకునే అవకాశం ఉందన్నారు. హాస్టల్, భోజనశాల, లైబ్రరీ, ఉపాధ్యాయుల క్వార్టర్స్ అధునాతన వసతులతో ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేస్తోందని వారు పేర్కొన్నారు. అనంతరం పలు గ్రామాల ప్రజలు ఎంపీకి తమ సమస్యలతో కూడిన అర్జీలను సమర్పించారు. వీర బ్రహ్మేంద్ర స్వామి మఠంలో జరిగిన పలు అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. కొత్త పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మైదుకూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నాగిరెడ్డి, జడ్‌పిటిసి రామగోవిందరెడ్డి, ఎంపిపి వీరనారాయణరెడ్డి, సర్పంచ్ లక్ష్మీదేవి, రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు తిరుపాల్‌రెడ్డి, సోమిరెడ్డిపల్లి సహకార బ్యాంక్ చైర్మన్ సుబ్బారెడ్డి, మైదుకూరు మార్కెట్ యార్డ్ డైరక్టర్ మన్యం శంకర్‌రెడ్డి, కాంట్రాక్టర్ శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సిఎంను కలిసిన రెడ్యం రామకృష్ణారెడ్డి, అచ్చుకట్ల షమీవుల్లా

సిఎం దృష్టికి పలు మండల సమస్యలు

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలానికి చెందిన పలువురు వైసిపి నాయకులు పలు మండల సమస్యలను సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆ మేరకు సోమవారం మైదుకూరులో జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి విచ్చేసిన సిఎంను వారు కలిశారు. ఈ సందర్భంగా ఆయా పంచాయితీల్లోని సమస్యలను నాయకులు, ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దుంపలగట్టు గ్రామ సర్పంచ్, వైసిపి నాయకులు రెడ్యం రామకృష్ణారెడ్డి, తవ్వారుపల్లె వైసిపి నాయకులు అమరేశ్వర్‌రెడ్డి, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు అచ్చుకట్ల కరీముల్లా తనయుడు అచ్చుకట్ల సమీవుల్లా, ఆంజనేయ కొట్టాలు సర్పంచ్ గోపిరెడ్డి పెద్దిరెడ్డి ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. సమస్యల పట్ల ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆ పార్టీ నాయకులు మంగళవారం తెలిపారు.

బాబు పాలనలోనే 'భవిష్యత్తుకు గ్యారంటీ'

ప్రజాశక్తి - కొండాపురం

చంద్రబాబు పాలనలోనే ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఉంటుందని తెలుగుదేశం పార్టీ కొండాపురం పట్టణ క్లస్టర్ ఇన్‌ఛార్జి గోరిశెట్టి బాబు అన్నారు. మంగళవారం కొండాపురం పట్టణంలో ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేయాలని, ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మినీ మేనిఫెస్టోలో పేర్కొన్న పథకాలను ప్రజలకు వివరించారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : టిడిపి అధినేత చంద్రబాబు అధికారం చేపడితేనే రాష్ట్ర భవిష్యత్తు బాగుపడుతుందని ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సతీమణి మౌనిక అన్నారు. మంగళవారం ఇంటింటికీ బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ప్రకాష్‌నగర్ కొత్తపల్లి పంచాయతీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికీ వెళ్లి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. టిడిపి ప్రభుత్వం ఏర్పాటైతే మినీ మెనిఫెస్టో వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో హరిత, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగయ్య, పక్కిరయ్య, ఓబులయ్య, తిరుపేలయ్య, వంశీకృష్ణ, ప్రవీణ్, చంద్ర, ఎల్లయ్య, రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో మౌనిక, నాయకులు

అట్టహాసంగా 'ఆడుదాం ఆంధ్ర'

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న సిద్దిక్, రాఘవరెడ్డి

ప్రజాశక్తి - ఖాజీపేట

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించేందుకు, వారిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమం ద్వారా క్రీడా పోటీలను నిర్వహిస్తుండడం ఆనందదాయకమని ఎంపిపి అబూబకర్ సిద్దిక్, ఖాజీపేట అగ్రహారం సహకారం సంఘం అధ్యక్షులు పివి రాఘవరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఖాజీపేట సచివాలయం పరిధిలోని నందిపాడు గ్రామంలో ఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా జరిగిన క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వేంపల్లె : గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాలతో ప్రతి ఒక్కరూ సంబరాలు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం.. ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆడుదాం.. ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని బక్కన్నగారిపల్లె, తాళ్లపల్లె, వేంపల్లె ప్రభుత్వ పాఠశాలల ఆటస్థలాల్లో కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, ఖోఖో వంటి క్రీడాపోటీలను నిర్వహించారు. పోటీలను జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఎంపిపి లక్ష్మి గాయత్రి, ఎంపిడిఓ సంపతి దివిజ, మాజీ సర్పంచ్ ప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, ఇఓపిఆర్డీ మల్లికార్జున రెడ్డి, ఎంఇఓ స్టాలిన్ ఐజాక్, మండల కో ఆప్షన్ మెంబర్ అసానయ్య, ఎంపిటిసిలు, వాలింటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు, ఉపాధ్యాయులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

కడప సిటీ : ప్రజారోగ్యానికి క్రిడా పోటీలు ఉపయోగకరమని సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి ఎ ప్రభాకరరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన పెండ్లిమర్రి మండలంలోని నంది మండలం సచివాలయ పరిధిలో ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామీణ, పట్టణ ప్రజల ఆరోగ్య భద్రత కేఓసం స్నేహపూర్వక వాతావరణంలో అందరి భాగస్వామ్యంతో క్రీడా పోటీలను 47 రోజులపాటు ఐదు దశలలో క్రీడలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చసిందని చెప్పారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జగన్మోహన్ రెడ్డి మరియు స్థానిక ఈవోపీఆర్డి మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చాపాడు : గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకే ఆడుదాం.. ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎంపిపి టి.లక్ష్మమయ్య తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని అన్నవరం గ్రామంలో ఆడుదాం.. ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ క్రికెట్, వాలీబాల్, కబడ్డీ క్రీడల్లో నైపుణ్యత కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సురేష్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీధర్ నాయుడు, ఈఓపీఆర్డీ రాధాకృష్ణవేణి, ఎంఈఓ వంశీకృష్ణ, వైసిపి మండల నాయకులు అన్నవరం రామ్మోహన్‌రెడ్డి, ఎంపిటిసి సీమోన్, సర్పంచులు పీరయ్య, మునీంద్రకుమార్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

బి.కోడూరు : మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం ఆడుదాం.. ఆంధ్ర క్రీడల కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ భాస్కరరావు, ఎపిఎం సీతారామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, రెవెన్యూ అధికారులు, మున్నెల్లి గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యఅతిథిలుగా బి కోడూరు సొసైటీ ప్రెసిడెంట్ ఒ.ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి ఒ.మాధవరెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల జడ్పీ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఆడుదాం.. ఆంధ్ర పోటీలను మున్సిపల్ చైర్మన్ మూలే హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పిటిసి తమ్మిశెట్టి బాలయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పడాల జగన్నాథ్, వ్యాయామ ఉపాధ్యాయులు నాగార్జున, రాజేశ్వరి, మాధవిలత, మున్సిపల్ మేనజేర్ పుల్లయ్య, ఆర్వో గంగిరెడ్డి, దాశరధి, వినోద్, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

మైదుకూరు : గ్రామీణ క్రీడాకారులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఆడుదాం.. ఆంధ్ర కార్యక్రమం ఉపయోగపడుతుందని మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచునూరి చంద్ర అన్నారు. మంగళవారం స్థానిక మేధా డిఫెన్స్ అకాడమీ క్రీడా మైదానంలో ఆడుదాం.. ఆంధ్ర కార్యక్రమాన్ని మాచునూరు చంద్ర, కమిషనర్ రంగస్వామి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులకు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది, కౌన్సిలర్స్, సచివాలయ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

ముద్దనూరు : యువతలో క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. ఇందులో భాగంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మంగళవారం నాయిబ్రాహ్మణ జిల్లా అధ్యక్షులు గురప్ప, సర్పంచ్ సరళ క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సూర్య నారాయణ, ఈఓపిఆర్డీ వీరభద్రుడు,ఎంఇఓ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు రాజబాబు, ఎంపీటీసీ జెడి ఇంద్రాణి, వ్యాయామ ఉపాద్యాయులు మాధవ రెడ్డి, దేవిక పాల్గొన్నారు.

పొద్దుటూరు : జీవితంలో ఉన్నతస్థాయికి చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆడుకుందాం.. ఆంధ్ర కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక అనిబిసెంట్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలో 52 టీంలు 250 మ్యాచ్‌లు ఆడుతారని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా నిర్వహిస్తారన్నారు. కార్యక్రమంలో అధికారులు, క్రీడాకారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికి తీసేందుకు ఆడదాం.. ఆంధ్ర పేరుతో క్రీడా పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయమని మార్కెట్ యార్డ్ చైర్మన్ రామమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆడదాం.. ఆంధ్ర క్రీడా పోటీలను మంగళవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో కృష్ణమూర్తి, ఎంపిటిసి జాఫర్, కసుమూరు సర్పంచ్ రవణమ్మ పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ కోరారు. స్థానిక ధ్యాన్‌చంద్ మైదానంలో ఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ యస్.హాఫీజుల్లా మునిసిపల్ కమిషనర్ వివి నరసింహరెడ్డి, హాల్ గంగాధర్ రెడ్డి, కౌన్సిలర్లు కోడి రమణ, కిషోర్, కొండలరావు, లక్ష్మీభార్గవి, గుల్జార్, రాము, కో-ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి, నాయకులు వెంకటనాథరెడ్డి, దేరంగుల చంద్రమౌళి, మధుసూదన్‌రెడ్డి, సచివాలయం సిబ్బంది, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

అట్లూరు : ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రోత్సహించేందుకే ఆడుదాం.. ఆంధ్ర క్రీడా పోటీలను నిర్వహిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ సుధా తెలిపారు. మండలకేంద్ర పరిధిలో అట్లూరు క్రాస్‌రోడ్డు అబిరెడ్డి స్వామి టెంపుల్ వెనుక భాగాన మంగళవారం ఆడుదాం.. ఆంధ్ర క్రీడా పోటీలను ఎంపిపి పొత్తపి రమాదేవి, సర్పంచ్ ఎల్లమ్మ ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి అందురి రామకృష్ణారెడ్డి, కొల్లు వెంకటసుబ్బారెడ్డి, ఎంపిటిసిలు చిన్న, లక్ష్మమ్మ, వేణు, సర్పంచ్ రమణ, సర్పంచ్ గంగమ్మ, జెసిఎస్ కన్వీనర్ మల్లికార్జున్‌రెడ్డి, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు సుబ్బరాయుడు, డీలర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

వేంపల్లెలో క్రీడా పోటీలను ప్రారభిస్తున్న ఎంపిడిఒ సంపతి దివిజ

టిడిపితోనే గ్రామ స్వరాజ్యం : భూపేష్‌రెడ్డి

టిడిపి జెండాను ఆవిష్కరిస్తున్న భూపేష్‌రెడ్డి

ప్రజాశక్తి - పెద్దముడియం

టిడిపితోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమని నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిదిలోని దిగువ కల్వటాల గ్రామంలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్‌రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. తమ పార్టీ ప్రభుత్వంలో పంచాయతీల్లో గ్రామ సర్పంచ్ ద్వారా అభివృద్ధి జరిగేదన్నారు. ప్రస్తుత వైసిపి పాలనలో సర్పంచ్‌లు కేవలం పదవులకు మాత్రమే పరిమితమయ్యారని తెలిపారు. వారి అధికారం గ్రామాభివృద్ధికి ఉపయోగపడడం లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ఈ దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. స్థానికంగా కల్వటాల గ్రామానికి రెండు సంవత్సరాల క్రితం ఓవర్ హెడ్ ట్యాంక్ మంజూరైందని, కానీ ఈ అసమర్థ ఎమ్మెల్యే పూర్తి చేయలేక గాలికి వదిలేశారని విమర్శించారు.ఎస్ఆర్‌బిసి అసంపూర్తి పనుల గురించి ముఖ్యమంత్రిని అడిగే ధైర్యం ఈ ఎమ్మెల్యే, ఎంపీకి లేదన్నారు. జమ్మలమడుగులో సిఎం జగన్ చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేస్తున్న తనను గెలిపించాలని భూపేష్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు నారాయణరెడ్డి, శివనాథ్‌రెడ్డి, కడప పార్లమెంట్ అధ్యక్షులు లింగారెడ్డి, ఆర్టీసీ మాజీ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, దేవగుడి యూత్ రాయల్ కిరణ్, చక్రపాణిరెడ్డి, దొడియం రవీంద్రారెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

ప్రజా సంక్షేమమే ఆకాంక్ష

జమ్మలమడుగు రూరల్ : ప్రజా సంక్షేమం, అభివృద్ధే ఆకాంక్ష అని టిడిపి ఇన్‌ఛార్జి సి.భూపేష్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని నర్సోజికొట్టాల దగ్గర కట్టకింద మారమ్మ తల్లి 25వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం మారెమ్మ తల్లిని, రంగనాయకుల స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. చండీహోమంలో పాల్గొన్నారు. కోలాటం పలువురిని ఆకట్టుకుంది. మారెమ్మ తల్లి నూతన సంవత్సరం క్యాలెండర్‌ను భూపేష్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు నారాయణరెడ్డి, శివనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, పార్టీ మండల బాధ్యులు నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాసులు, ఐఎల్ చిన్న, నవీన్ రాయల్, దేవగుడి యూత్ పుల్లారెడ్డి, మోహన్‌రెడ్డి, రాయల్ కిరణ్, నాని, మల్లికార్జున, రాజారెడ్డి, మారెమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బలిజలకు ఏమీ చేయలేదని చెప్పడం శోచనీయం

ప్రజాశక్తి - వేంపల్లె

టిడిపి బలిజలకు ఏమీ చేయలేదని వైసిపి నేతలు చెప్పడం శోచనీయమని ఇడుపులపాయ టిడిపి యూనిట్ ఇన్‌చార్జి పోతిరెడ్డి శివ అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ఎప్పుడూ బలిజ కులస్తులకు అండగా ఉందన్నారు. జిల్లాలో టిడిపి ఎప్పటికీ ఒక పార్లమెంటు, రెండు అసెంబ్లీ స్థానాలు బలిజలకు ఇస్తుందన్నారు. ప్రస్తుతం వైసిపి ఎమ్మెల్సీగా ఉన్న రామచంద్రయ్యకు రాజ్యసభ హోదా కల్పించింది టిడిపినే అని పేర్కొన్నారు. ఈ విషయాన్ని వైసిపి నేతలు గుర్తు చేసుకోవాలన్నారు. వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం, గండిచైర్మన్ పదవికి ముందుగా టిడిపినే బలిజలకు అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లె గ్రామాల్లో అత్యధికంగా బలిజలున్నారని ఇప్పటికీ రోడ్డు వసతి లేదన్నారు. పోలాలకు వెళ్లేందుకు దారులు లేవని తెలిపారు. పులివెందులలో సిరిబండి విషయంలో బలిజల మనోభావాలు దెబ్బతినేలా వైసిపి విధానాలున్నాయని తెలిపారు. టిటిడి చైర్మన్‌ను కూడా బలిజలకు గతంలో టిడిపి కేటాయించిందని తెలిపారు. బలిజలపై ప్రేమ ఉంటే ముందు బలిజలకు గండి చైర్మన్ ఇవ్వకుండా ఎన్నికలు వస్తున్నాయని ఇప్పుడు ఇవ్వడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో పి.పి చెంద్రాయుడు, పోతిరెడ్డి శివ, కావలి భానుకిరణ్, రాయల్ పోతిరెడ్డి, నర్సింహులు, శ్రీనువాసులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న పోతిరెడ్డి శివ